GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 240 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 25-02-2025 | పేజీలు : 3



## మార్చి 21 వరకు బడ్జెట్ సమావేశాలు

- బీఏసీలో నిర్ణయం

**టి మీడియా, ఫిబ్రవరి 24, ,అమరావతి :**


బడ్జెట్ సమావేశాలను మార్చి 21 వరకూ నిర్వహించాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధ్యక్షతన జరిగిన శాసనసభ వ్యవహారాల కమిటీ నిర్ణయించింది. ఈ నెల 28న వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. మార్చి 19 నాటికి బడ్జెట్ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించారు. మార్చి 19న బడ్జెట్?కు శాసనసభ ఆమోదం తెలపనుంది. బడ్జెట్ ఆమోదం పొందాక సభ వాయిదా పడటం ఆనవాయితీ. కానీ ఇతర అంశాలు ఏమైనా ఉంటే చర్చించేందుకు వీలుగా మార్చి 20, 21 తేదీలు రెండు రోజులు రిజర్వ్ దినాలుగా ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, విష్ణుకుమార్ రాజు తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

# 2047 నాటికి స్వర్ణాంధ్ర కల సాకారం

## ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం

- గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**టి మీడియా, ఫిబ్రవరి 24,అమరావతి :**




ఎన్నికల్లో ప్రజలు మా ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఇచ్చారని, ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు.గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైందని, గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం ఎంతో నష్టపోయిందని గవర్నర్ వ్యాఖ్యానించారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నామన్న గవర్నర్, అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ దస్త్రంపై సంతకం చేశామని, అన్న క్యాంటీన్లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నామని తెలిపారు.తలసరి ఆదాయం పెరిగింది: కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామన్న గవర్నర్, తమ ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగిందని చెప్పారు. అవకాశాలిస్తే ప్రతి ఒక్కరూ మెరుగైన సేవలు అందిస్తారని అన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తామని వెల్లడించారు. ప్రతినెలా 1వ తేదీనే ఇంటికి వెళ్లి పింఛన్లు అందిస్తున్నామని, పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తున్నామని అన్నారు. విద్య, వైద్యం, మౌలికవసతులపై ప్రత్యేక దృష్టి సారించామన్న గవర్నర్, బీసీవర్గాలు సమాజానికి వెన్నెముక అని వారికోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. స్థానికసంస్థలు, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కేటాయించినట్లు గుర్తు చేశారు.ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టాం. అర్హులైన అందరికీ సొంతిల్లు ఉండాలనేది మా ఆకాంక్ష. ప్రతి కుటుంబానికి సురక్షిత తాగునీరు, విద్యుత్ ఉండాలి. యువతకు మెరుగైన శిక్షణ ఇవ్వాలనేది మా విధానం. పీ-4 విధానం ద్వారా మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలో పేదరికం నిర్మూలించేందుకు కట్టుబడి ఉన్నాం. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సరికొత్త విధానాలు తెచ్చాం. ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ద్వారా పేదలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నాం". - జస్టిస్ అబ్దుల్ నజీర్, గవర్నర్

### టూరిజంలో పెట్టుబడులు

మన బడి - మన భవిష్యత్తు' ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని గవర్నర్ తెలిపారు. మెరిట్ ఆధారంగా 9 వర్సిటీలకు వీసీలను నియమించామని, స్థానికసంస్థల్లో పోటీకి ఇద్దరు పిల్లలే ఉండాలన్న నిబంధన ఎత్తివేశామని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం వచ్చాక పారిశ్రామికవేత్తలను ఆహ్వానించామని, ఐటీఐలు, పాలిటెక్నిక్‌ల్లో 200 స్కిల్ హబ్‌లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఉండాలనేది సీఎం ఆకాంక్ష అని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలతో టూరిజంలో పెట్టుబడులు పెరిగాయని గవర్నర్ నజీర్ అన్నారు. ఎంఎస్ఎంఈలకు అండగా ఉన్నామని, అన్నివిధాలా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా అనేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.రాయలసీమలో కరవు అనేదే ఉండదు: తాగు, సాగు, పారిశ్రామిక

మిగతా 3లో..



## రాష్ట్రంతో పేగుబంధం తెంపుకున్నారు

- పార్టీ పేరు కూడా మార్చుకున్నారు
- కేసీఆర్ గురించి సీఎం రేవంత్ రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి24, నిజామాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర సాధనలో పట్టభద్రులది కీలక పాత్రని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్‌లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్?ఎస్? అధినేత కేసీఆర్, ఆ పార్టీ నేతలపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన పట్టభద్రుల కోసం కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు.

### వాళ్లే కేసులు వేశారు

కేసీఆర్ అవసరం తెలంగాణకు లేదని ప్రజలు తీర్పు ఇచ్చారని, రాష్ట్రంతో పేగుబంధం తెంచుకుని పార్టీ పేరు కూడా మార్చుకున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. చేసింది చాలు ఇక ఫామ్‌హౌస్‌లో విశ్రాంతి తీసుకోవాలని ప్రజలు ఆయనకు చెప్పారని ఎద్దేవా చేశారు. ప్రజలు తిరస్కరించినా కేసీఆర్‌లో మార్పు రాలేదని, ఫామ్ హౌస్‌లో కూర్చుని రాష్ట్ర ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. పది సంవత్సరాల పాటు ఏమీ చేయనిబీఆర్ఎస్నేతలు,ఇవాళతమనితప్పుపడుతున్నారని, ఏడాదిలోనే తాము ఏమీ చేయలేదని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.పది సంవత్సరాల పాటు నోటిఫికేషన్లు ఇవ్వలేదని, ఇచ్చిన వాటి మీద వాళ్లే కేసులు వేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏడాదిలోనే 55,163 మందికి జాబ్స్ ఇచ్చిందని, 11,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల పాటు టీచర్లకు పదోన్నతులు, బదిలీలు కల్పించలేదని వెల్లడించారు. తమ ప్రభుత్వం రాగానే వాటిని పూర్తి చేశామని పేర్కొన్నారు.క్రీడల్లో యువత రాణించేందుకు

మిగతా 3లో..

## ఆటంకం ఏర్పడుతుందనే రేవంత్ రెడ్డి రాలేదు

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**టీ మీడియా ,ఫిబ్రవరి 24 ,హైదరాబాద్:**



ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా బయటకు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడకు రాలేదని స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరగడంతో ఎనిమిది మంది అందులోనే చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. వారిని కాపాడేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పార్టీ సీనియర్ నేత జానారెడ్డితో కలిసి మంత్రి కోమటిరెడ్డి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, ఓ వైపు ఎనిమిది మంది ప్రాణాపాయ స్థితిలో ఉంటే కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమని అన్నారు. టన్నెల్ వద్ద ఘటనాస్థలికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాలేదంటూ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ప్రశ్నించడాన్ని మంత్రి తప్పుబట్టారు. ఎస్ఎల్‌బీసీ ఘటన తీవ్ర విషాదకరమైనదని, ఈ ప్రమాదం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు కోసం పనిచేయడానికి సిక్కిం, ఝార?ండ్ సహా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ప్రాణాలతో బయటకు రావాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నామని అన్నారు. వీరిని కాపాడేందుకు ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి రంగంలోకి దిగిందని ఆయన తెలిపారు. ఎస్ఎల్‌బీసీ ఘటనపై రాజకీయ విమర్శలు చేస్తే, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. మంత్రులు ఇక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ వద్ద రెస్క్యూ కొనసాగుతోందని, ఈ సహాయక చర్యలకు ఇబ్బందులు రావొద్దనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడకు రాలేదని తెలిపారు. కానీ కేటీఆర్ రాలేదని విమర్శలు చేయడం సరికాదని విమర్శించారు. సిరిసిల్లలో, కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రమాదం జరిగినప్పుడు కేటీఆర్ వెళ్లారా అని ప్రశ్నించారు.

# స్టాక్ మార్కెట్లు క్రాష్

## రూ.5లక్షల కోట్లు ఆవిరి

- సెన్సెక్స్ 856 పాయింట్స్
- నిఫ్టీ 242 పాయింట్స్ డౌన్

**టి మీడియా, ఫిబ్రవరి 24,ముంబై:**



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా ఐదో రోజు నష్టాలను చవిచూశాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, ఐటీ స్టాక్‌లు భారీగా నష్టపోయాయి. మదుపరుల సంపద ఏకంగా రూ.5లక్షల కోట్ల మేర ఆవిరైంది. యూఎస్‌లో వినియోగదారుల డిమాండ్ తగ్గడం, మరోవైపు ట్రంప్ టారిఫ్ బెదిరింపుల కారణంగా యూఎస్, ఆసియా స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయాయి. వాటి ప్రభావం ఇండియన్ స్టాక్ మార్కెట్లపై కూడా పడింది.చివరికి బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ సెన్సెక్స్ 856 పాయింట్లు నష్టపోయి 74,545 వద్ద స్థిరపడింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ నిఫ్టీ 242 పాయింట్లు కోల్పోయి 22,553 వద్ద ముగిసింది.

### లాభపడిన షేర్లు

ఎం అండ్ ఎం, కోటక్ బ్యాంక్, ఐటీసీ, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకి, ఐటీసీ, హిందూస్థాన్ యూనిలివర్ నష్టపోయిన షేర్లు హెచ్‌సీఎల్ టెక్, జొమాటో, టీసీఎస్, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, ఎన్‌టీపీసీ, ఎల్ అండ్ టీ, ఇండస్ఇండ్ బ్యాంక్, అదానీ పోర్ట్స్ రంగాలవారీగా చూస్తే నిఫ్టీ బ్యాంక్, ఫైనాన్సియల్ సర్వీసెస్, మెటల్, ఐటీ, రియాలిటీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆయిల్ గ్యాస్ సూచీలు దాదాపు 1%-2.5% వరకు పడిపోయాయి. బీఎస్ఈలోని అన్ని లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ ఏకంగా రూ.5.07 లక్షల కోట్లకు తగ్గి రూ.397.13 లక్షల కోట్లకు చేరింది.నిఫ్టీ గత 28 సంవత్సరాల్లో అత్యంత దారుణమైన నెలవారీ నష్టాలను చవిచూసింది. దీనిలో నిఫ్టీ లాభాలు, వృద్ధి రేటు రెండూ బాగా తగ్గిపోయాయి.ఫిబ్రవరిలో నిఫ్టీ 50, సెన్సెక్స్ రెండూ దాదాపు 4 శాతం మేర క్షీణించాయి. 2024 సెప్టెంబర్ 27న నమోదైన గరిష్ఠ లాభాల స్థాయి నుంచి అవి వరుసగా 13.8 శాతం, 12.98 శాతం మేర పతనమయ్యాయి.

### పతనానికి కారణం ..?

వినియోగదారుల డిమాండ్ తగ్గడం అమెరికాలో సుంకాల పెంపు, వ్యయ ఒత్తిళ్లు కారణంగా ఆందోళనలు నెలకొన్నాయి. దీనితో ఫిబ్రవరిలో యూఎస్ వినియోగదారుల డిమాండ్ భారీగా (71.7 శాతం నుంచి 64.7 శాతానికి) పడిపోయింది. ఈ ప్రభావం ప్రపంచ మార్కెట్లపై కూడా పడింది. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, చైనా దిగుమతులపై

3లో..



## విద్యుదాఘాతంతో నలుగురి మృతి

**టీ మీడియా ,ఫిబ్రవరి 24 ,గుంటూరు:**

జిల్లాలోని పెదకాకానిలో విషాదం చోటు చేసుకుంది. కాళీ గార్డెన్స్ రోడ్డులో గోశాల వద్ద విద్యుదాఘాతంతో నలుగురు మృతి చెందారు. సంపులో పూడిక తీస్తుండగా ఈ ఘటన జరిగింది. ఈ ఘటనతో ఒక్కసారిగా రైతు కుటుంబంతో పాటు కూలీల కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాలను స్థానిక ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు తరలించారు. అలాగే ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ఈ ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




## క్రికెటర్లను కిడ్నాప్‌కు ఉగ్రవాదుల ప్లాన్

### పాకిస్తాన్‌లో భారీ దాడికి స్కెచ్

**టి మీడియా,ఫీబ్రవరి 24, ప్రత్యేక ప్రతినిధి :**


పాకిస్తాన్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ జరుగుతున్న సమయంలో ఒక కీలక వార్త బయటకు వచ్చింది. ఈ టోర్నమెంట్ పై ఉగ్రవాద దాడినీడలుఅలుముకుంటున్నాయి. టోర్నమెంట్ మధ్యలో వచ్చిన ఈ నివేదిక సంచలనం సృష్టించింది. ఎందుకంటే, ఈ టోర్నమెంట్‌లో ఇంకా చాలా మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ నివేదికలో ఉగ్రవాద దాడులతో పాటు, కిడ్నాప్‌లకు కూడా ప్రణాళికలు వేస్తున్నారని పేర్కొన్నారు. ఓ న్యూస్ ఛానల్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ఈ సమాచారాన్ని అందించారు. టోర్నమెంట్ పై ఈ ముప్పు పొంచి ఉందని పాకిస్తాన్‌తో పాటు, భారత నిఘా సంస్థలకు కూడా సమాచారం అందిందని ఆయన చెప్పారు.పాకిస్తాన్‌లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీపై గ్రూప్

3లో..

# అసెంబ్లీకి వచ్చిన జగన్

- 11 నిమిషాలకే వాక్ అవుట్

**టి మీడియా, ఫిబ్రవరి 24, ,అమరావతి :**



ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. అనర్హత వేటు తప్పించుకునేందుకు అసెంబ్లీకి వచ్చిన జగన్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన 11 నిమిషాలకే ఇక చాల్లే పోదం పదండి అన్నట్లు వైఎస్సార్సీపీ సభ్యులతో కలసి బయటకు వచ్చేశారు. ఉన్న కొద్దిసేపు గవర్నర్ ప్రసంగం సాగుతున్న సమయంలోనూ సభలో గందరగోళం సృష్టించేందుకు వైఎస్సార్సీపీ సభ్యులు యత్నించారు. వైఎస్సార్సీపీని ప్రతిపక్షంగా గుర్తించాలని ఆ పార్టీ సభ్యుల నినాదాలు చేశారు. వారి నినాదాల మధ్యే గవర్నర్ ప్రసంగం కొద్దిసేపు సాగింది. బడ్జెట్? సమావేశాల సందర్భంగా అసెంబ్లీకి విచ్చేసిన గవర్నర్ నజీర్‌కు సీఎం చంద్రబాబు నాయుడు, సభాపతి అయ్యన్నపాత్రుడు స్వాగతం పలికారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్‌తో పాటు మిగిలిన 10 మంది ఎమ్మెల్యేలు బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్నారు. స్పీకర్ అనుమతి లేకుండా వరుసగా 60 రోజులు సభకు గైర్హాజరు అయితే అనర్హత వేటు పడుతుందనే భయంతోనే వారు సభకు హాజరయ్యారని కూటమి నేతలు విమర్శించారు.

# ఫిక్స్ అయిపోండి..

- వైసిపికి ప్రతిపక్ష హెూదా రాదు
- డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**టి మీడియా, ఫిబ్రవరి 24,అమరావతి :**



" ఫిక్స్ అయిపోండి.. 11 సీట్లతో ఈ ఐదేళ్లూ వైసిపికి ప్రతిపక్ష హెూదా రాదు " అని ఎపి డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మీడియా పాయింట్ వద్ద పవన్ మాట్లాడుతూ %ొ% ప్రతిపక్ష హెూదా అడిగితే ఇచ్చేది కాదని, ప్రజలు ఇస్తేనే వస్తుందని చెప్పారు. అత్యధిక మెజార్టీలో రెండో స్థానంలో ఉన్న పార్టీకి ప్రతిపక్ష హెూదా ఇస్తారన్నారు. ఈ విషయంలో వైసిపి సభ్యులు హుందాగా ప్రవర్తించాలని హితవు పలికారు. వైసిపి సభ్యులు ప్రతిపక్ష హెూదా కోరుతున్నారనీ, సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని చెప్పారు. తమ కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా వాళ్లకి ఆ హెూదా దక్కేది అని తెలిపారు. ప్రతిపక్ష హెూదా ఇవ్వకపోతే సభను అడ్డుకుంటామని చెప్పడం సరికాదని అన్నారు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లను గౌరవించి అసెంబ్లీకి రావాలని, సమస్యలు, ప్రభుత్వ లోటుపాట్లు తెలియజేయాలని సూచించారు. సంఖ్యకు అనుగుణంగా స్పీకర్ సమయం కేటాయిస్తారని అన్నారు. వైసిపి సభ్యులు హుందాగా ప్రవర్తించాలని, సభకు రాగానే ఆందోళన చేయడం ఆ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం అని మండిపడ్డారు. " ఫిక్స్ అయిపోండి.. 11 సీట్లతో ఈ ఐదేళ్లూ వైసిపికి ప్రతిపక్ష హెూదా రాదు. " అని పవన్ స్పష్టం చేశారు. వాళ్లని అవమానపరచాలనో.. తగ్గించాలనో కాదు. ఆ హెూదా ఇవ్వడానికి నిబంధనలు ఉన్నాయని అన్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని వైసిపి సభ్యులు ప్రవర్తించాలని కోరారు. ఓట్ల శాతాన్ని దృష్టిలో పెట్టుకుంటే వారు జర్మనీ వెళ్లిపోవాలని అని పవన్ కల్యాణ్ ఎద్దేవా చేశారు.



# అసత్యపు ఆరోపణలు మానండి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే వర్గం నాయకులు

**టీ మీడియా, ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో :**

ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు అని కాంగ్రెస్ ఎమ్మెల్యే వర్గం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వనపర్తి జిల్లా కేంద్రంలో తరుణి ఫంక్షనల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వర్గం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మతిభ్రమించి మాట్లాడుతున్నాడు అని ఎమ్మెల్యే వర్గంపై లేనిపోని ఆరోపణలు చేసి దిగజారి రాజకీయాల చేస్తున్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో చిన్నా రెడ్డి గోపాల్పేట్,.ఘనపూర్ లో ప్రజలు నాయకులపై చేసిన ఆరోపణలు రుజువు చేయాలి, లేకుంటే వనపర్తి నుంచి తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు.పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ మాట్లాడుతూ వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ హుందాతనంతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు. తప్పుడు ఆరోపణలపై చిన్నారెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారు. వనపర్తి అభివృద్ధి కోసం పాటుపడాలి తప్ప కాంగ్రెస్ పార్టీలో కోలహాలు సూచించడానికి కాదు అని సూచించారు.గోపాల్పేట మాజీ ఎంపీపీ ప్రభావతిమాట్లాడుతూ మాజీ మంత్రి చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. మండలంలో మార్కెట్ యార్డ్ శంకుస్థాపన చేస్తే నా భర్త పై లేనిపోని అరోపనాలు చేస్తున్నారు. మేము భూస్వాములం కాదు, మాకు నాలుగు ఎకరాల భూమి ఉన్న నాయకులం, నీలా వందల ఎకరాలు ఉన్న భూస్వామిని కాదు నిన్ను నమ్ముకొనీ ఆస్తులు పోగొట్టుకున్నామని అని అన్నారు. వెంట తిరిగే నాయకులకు కనీసం మంచినీళు కూడా ఇవ్వవు నువ్వేనా సత్య శీలా రెడ్డిని మాట్లాడేది నువ్వెంత నీ బ్రతుకు ఎంత గోపాల్పేట్ మండల ప్రజలకు అందరికి తెలుసు అని ఎదేవా చేశారు.




# సర్వ మతసారమే మానవ జీవన విధానం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, ఫిబ్రవరి 24,మేడ్చల్:**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి. పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్ద నూతనంగా నిర్మించనున్న "మస్జిద్ – ఈ – మహబూబున్నీసా బేగం %ఆ% మెహబూబా అఖ్తరి" మస్జిద్ కు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సర్వమత సారమే మానవ జీవన విధానమన్నారు. అల్లా దయతో నిర్మాణం త్వరగా పూర్తి కావాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి క్రిష్ణ, మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, శంభీపూర్ కృష్ణ, జక్కుల విజయ శ్రీనివాస్, ఆనంద్, మాజీ ఎంపిటీసీ బండారి మహేష్, వెంకటేష్, మైనార్టీ నాయకులు మహమ్మద్ అలీ నాయర్, చర్చి గాగిల్లాపూర్ బిఆర్ఎస్ మైనారిటీ ప్రెసిడెంట్ రాహాత్ అలీ, మేడ్చల్ మల్కాజ్గిరి ఉర్దూ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ మహమ్మద్ నసీరుద్దీన్ ఖాద్రీ, ఖాజీ మహమ్మద్ అబ్దుల్ రషీద్, నాయకులు షేక్ గౌస్, మహమ్మద్ చాంద్ భాషా, శంషుద్దీన్, మహమ్మద్ జాకీర్, మహమ్మద్ ఇనాయత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# తోడబుట్టినోడిని చంపిన సోదరీమణులు

**టీ మీడియా, ఫిబ్రవరి 24, జగిత్యాల :**



జిల్లా కేంద్రంలోని పోచమ్మవాడకు చెందిన జంగిలి బసవయ్యకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. అందరికీ వివాహాలయ్యాయి. బసవయ్య కుమారుడు శ్రీనివాస్ ఆర్టీఏ ఏజెంట్గా పనిచేసేవాడు. మరో కుమారుడు గతంలోనే మరణించాడు. ముగ్గురు కూతుళ్లల్లో పెద్ద కుమార్తె భారతపు వరలక్ష్మి భర్త చనిపోవడంతో 22 ఏళ్లుగా పుట్టింట్లోనే తండ్రి దగ్గర ఉంటోంది. చిన్న కుమార్తె వొద్నాల శారద కూడా భర్తను వదిలేసి తండ్రి వద్దే పుట్టింట్లో ఉంటోంది. ఈ ఇద్దరు బసవయ్యకున్న ఆస్తిలో భాగంగా ఇంటిపక్కనే ఉన్న వంద గజాల స్థలాన్ని తమకివ్వాలని తండ్రిని బలవంతం చేస్తున్నారు. కానీ, వందగజాల భూమిని కొడుకు శ్రీనివాస్కే రాసిస్తానని తండ్రి చెప్పడంతో.. అప్పట్నుంచీ గొడవ మొదలైంది. దాంతో వరలక్ష్మి, శారదా ఇద్దరూ కలిసి కోర్ట్ మెట్లెక్కారు. ఇప్పటికే ఈ కేసు కోర్టులో నడుస్తోంది.శ్రీనివాస్ ప్రస్తుతం హనుమాన్ వాడలో కిరాయి ఉంటుండగా.. ఆదివారం వేళ తల్లిదండ్రులను చూడ్డానికి పోచమ్మవాడలోని సొంత ఇంటికి వచ్చాడు. తండ్రితో మాట్లాడుతున్న క్రమంలో వరలక్ష్మి, శారదా కూడా మధ్యలో ఎంటరయ్యారు. దాంతో భూమి విషయంలో మాటామాటా పెరిగింది. ఇద్దరు చెల్లెళ్లు కట్టెలందుకుని రోడ్డుమీదకు ఈడ్చి శ్రీనివాస్ను చితకబాదారు. దాంతో తలపైన గాయాలైన శ్రీనివాస్ అక్కడికక్కడే మూర్ఛబోగా%ొ% ఆసుపత్రికి తరలించారు. కానీ, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శ్రీనివాస్ మృతి చెందడంతో ఈ ఘటన జగిత్యాలలో సంచలనంగా మారింది.పోచమ్మవాడలో ఉన్న వందగజాల స్థలం విలువ సుమారు 20 లక్షల వరకూ ఉండొచ్చునేమో. కానీ, నిత్యం కలిసుండే ఒకే కుటుంబంలో పట్టువిడుపుల్లేకుండా%ొ% కాంప్రమైజ్ అవ్వకుండా%ొ% ఒకరినొకరు అర్థం చేసుకునే పరిస్థితుల్లేకుండా నిత్యం గొడవ పడటం.. అది కాస్తా ముదిరి ప్రాణాలపైకే తేవడం బసవయ్య కుటుంబంలో తీవ్రవిషాదాన్ని రేపింది. మృతుడు శ్రీనివాస్ భార్య ఫిర్యాదు మేరకు వరలక్ష్మి, శారదపై పోలీసులు మర్డర్ కేసు నమోదు చేశారు. మరోవైపు, నిందితులు వరలక్ష్మి, శారదా పోలీసుల ముందు లొంగిపోయారు. మొత్తంగా సభ్యసమాజం నివ్వెరబోయేలా చేసిన ఈ ఘటన మానవ సంబంధాలు రాను రాను ఎంతలా మసకబారిపోతున్నాయో చూపించింది.



# బ్రహ్మోత్సవాలు పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి24,మేడ్చల్ :**

మేడ్చల్ నియోజకవర్గం కీసర మండల కేంద్రం పరిధిలోని కీసర గుట్ట శ్రీ భవాని సామెత రామ లింగేశ్వర స్వామి బ్రహ్మోస్తావాలు సందర్భంగా శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోస్తావల ప్రారంబః పూజ కార్యక్రమంలో చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు అంతకుముందు స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శనం చేసుకున్నారు.



# వారణాసి వద్ద రోడ్డు ప్రమాదం

- సంగారెడ్డి జిల్లాకు చెందిన ముగ్గురు మృతి

**టీ మీడియా, ఫిబ్రవరి 24, వారణాసి :**

ఉత్తరప్రదేశ్ వారణాసి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో సంగారెడ్డి జిల్లాకు చెందిన ముగ్గురు మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో జహీరాబాద్ నీటి పారుదల శాఖ డీఈ వెంకటరామిరెడ్డి (46), ఆయన భార్య విలాసిని (40), మల్గికి చెందిన కారు డ్రైవర్ మల్లారెడ్డి (42) ఉన్నారు.ద్విచక్ర వాహనాన్ని తప్పించే క్రమంలో రోడ్డు పక్కన నిల్చున్న టిప్పర్ వాహనాన్ని కారు ఢీకొట్టడంతో వెంకటరామిరెడ్డి, విలాసిని, డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులు వెంకటరామిరెడ్డి స్వస్థలం న్యాల్కల్ మండలం మామిడిగి కాగా, సంగారెడ్డిలో స్థిర నివాసం ఉంటున్నారు.

**సీఎం సంతాపం**

వారణాసిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సంగారెడ్డి జిల్లా వాసులు మృతి చెందడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స, తక్షణ సహాయక చర్యలను అందించేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ అధికారులతో మాట్లాడాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు.

# శివ యాదవ్ జన్మదిన వేడుకలు

**టీ మీడియా, ఫిబ్రవరి 24,మేడ్చల్:**



సోమవారము ఉదయం శంభిపూర్ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు శివ యాదవ్ జన్మదిన సందర్బంగా బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభిపూర్ రాజుని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.



# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా కమిటీ

**టీ మీడియా,ఫిబ్రవరి 24,పెద్దపల్లి :**

జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.సోమవారం టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు వినతిపత్రం అందించారు.అనంతరం జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా ఇంచార్జి వల్లాల జగన్ లు మాట్లాడుతూ... జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు.జర్నలిస్టులందరికి వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని అన్నారు.ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్నిఅమలు చేయాలని అన్నారు.రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫణి సుదర్శన్,నాయకులు ఇరుకుల్ల వీరేశం,సాబీర్ పాషా,సబ్బు సతీష్, చొప్పరి సుమన్,పూసాల రవి,జంగపల్లి సాగర్, సల్పాల ప్రశాంత్,శ్రీనివాస్,శోభన్,ప్రభాకర్ స్వామిలతోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్

**టీ మీడియా, ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో :**



తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్దిగారి స్వామి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వనపర్తి జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టడం జరిగింది. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ సోమవారం రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలి. జర్న లిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్ల స్థలాలు ఇవ్వాలి. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలి. ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాలి. జర్నలిస్టుల కంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలి. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలు అయ్యేలా చొరవ తీసుకోవాలి. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైంది. ఇప్పటికే రెండు సార్లు వాయిదా వేసింది. వెంటనే అర్హులైన జర్నలిస్టు లందరికీ కొత్త కార్డులివ్వాలి. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలుచేయాలి. రాష్ట్రంలో జర్నలిస్టుల పై దాడులను అరి కట్టాలి. ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలి.మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలి.అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలి. జర్నలిస్టుల దయనీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే పై సమస్యలను పరిష్కరించేలా కలెక్టర్ చర్యలు తీసుకోని ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**టీ మీడియా,ఫిబ్రవరి 24,పెద్దపల్లి :**



రామగిరి స్థానిక ఐ ఎన్ టి యు సి భవనం లో యువ నాయకులు శ్రీపాద ట్రస్టు చైర్మన్,శ్రీనుబాబు జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ అరెల్లి కొమురయ్య,మాజీ ఉపసర్పంచ్ కనకయ్య, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ ఇజ్జగిరి వెంకటేష్, ఆధ్వ ర్యంలో సోమవారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.శ్రీనుబాబు,పుట్టినరోజు సందర్భంగా కోదండ రామాలయం లో పూజలు నిర్వహించి అర్చన చేసారు అనంతరం శ్రీపాద భవనం లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.అనంతరం నాగేపల్లి మరియు బేగం పేట్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ మరియు పెన్నులు పంపిణీ చెయ్యడంతో పాటు బేగంపేట ప్రభుత్వ ఆసు పత్రిలో పండ్లు పంపిణీ చేశారు అనంతరం మండల నాయకులు మాట్లాడు తూ.. శ్రీనుబాబు,ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ను సస్పెండ్ చేయాలి

- అధ్యక్షులు శివ నాయక్

**టీ మీడియా, ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లాపెద్దమందడి మండలంలోని రాజాపేట దగ్గర ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ లోనే విద్యార్థులతో మరుగుదొడ్లు శుభ్రం చేపిస్తున్న ప్రిన్సిపల్ స్కావెంజర్లను తన సొంత పని కోసం వినియోగించుకుంటున్న ప్రిన్సిపాల్ తిరుపతయ్య గౌడ్ విద్యార్థుల చదువులను ఆటంకం కల్పిస్తున్న ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో వనపర్తి జిల్లా కలెక్టర్ ని కోరిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్ , మాట్లాడుతూ విద్యార్థులకు సరైనటువంటి ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారంగా మెనూ పాటించకుండా నీళ్ల చారు పోస్తున్న ప్రిన్సిపాల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి హాస్పిటల్ సమస్యలు వస్తే ఆటోలో తీసుకుపోవడానికి కూడా విద్యార్థుల దగ్గర డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థులు డబ్బులు ఇవ్వకపోతే హాస్పిటలకు తీసుకెళ్లని ప్రిన్సిపల్ విద్యార్థులతో ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నాడు. నెకోరిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్, మహేష్ నాయక్, మోహన్ నాయక్ , చింటూ నాయక్ , కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**టీ మీడియా,ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో :**

రుక్కన్నపల్లి తాండాకు చెందిన యువకుడు సచిన్ ఖిల్లా గణపురం మండలం సోలిపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న పెయింట్స్ హార్డ్వేర్ దుకాణాన్ని సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.పెయింట్స్ , హార్డ్వేర్ దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్న సచిన్ ను ఎమ్మెల్యే అభినందించారు.కార్యక్రమంలో ఖిల్లా ఘనపురం మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి, ముందటి తండా మాజీ సర్పంచ్ జయంతి, భాషా నాయక్, గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**హైమాస్ట్ లైట్ల వెలుగులు**

గ్రామాలలో ఏర్పాటు చేసే హైమాస్ట్ లైట్లతో పల్లెల్లో వెలుగులు నిండడంతో పాటు కొత్తదనం సంతరించుకుంటున్నాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి, చీకరు చెట్టు తండా, వీరాయపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన, హైమాస్ట్ లైట్లు ఆయన ప్రారంభించారు. లైట్ల నిర్వహణను సక్రమంగా చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సిద్దయ్య, తిక్కన్న, రాధాకృష్ణ తిరుపతి రెడ్డి, నాయకులు చందు, శ్రీశైలం, వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిక్షణం ప్రజా సేవ కోసం..కూన శ్రీశైలం గౌడ్

**టీ మీడియా, ఫిబ్రవరి 24,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలను కలిసివారి సమస్యలు అడిగితెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రతిక్షణం ప్రజా సేవ,ప్రజాసంక్షేమం కోసంపాటుపడుతాఅన్నారు. నిరంతరం నియోజకవర్గం అభివృద్ధి కోసంపని చేస్తానన్నారు. ఈకార్యక్రమంలోని యోజకవర్గంప్రజలు, నాయకులు, సంక్షేమసంఘాలనాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# అన్యాయం జరగకుండా కాపాడుకుంటాం

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, ఫిబ్రవరి24,మేడ్చల్ :**



దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 453, 454లోని చిన్న చెల్క భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటూ ఏర్పాటు చేసిన బోర్డులతో తీవ్ర గందరగోళానికి గురైన రైతులు దుండిగల్ లోని వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై రైతులు సాగు చేసుకునే భూమిలో ప్రభుత్వం బోర్డులు ఏర్పాటు చేయడంపై అధికారులతో చర్చిస్తామని, ఏ ఒక్క రైతు కూడా అన్యాయం జరగకుండా కాపాడుకుంటామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితం సాగు కోసం నిరుపేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం చూస్తోందని, ఈ 453, 454 సర్వే నెంబర్లలోని రైతులల్లో ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా కాపాడుకుంటామని అన్నారు. చట్టపరంగా రక్షించుకుందామని, రైతుల భూముల పరిరక్షణలో రాజకీయాలకతీతంగా పోరాడేందుకు తాను సిద్ధమన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్లు, రైతులతో కలిసి దుండిగల్ ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే తహసిల్దార్ తో సమస్య తీవ్రతపై చర్చించారు.రైతులకు పూర్తిస్థాయి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలి ఎమ్మార్వో ను ఆదేశించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దుండిగల్ గ్రామంలోని సర్వేనెంబర్ 453, 454 లలోని భూములు, రైతులకు సంబంధించిన వివరాలను పూర్తిగా సేకరించి ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అవసరమైతే ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, శంభీపూర్ కృష్ణ, జక్కుల విజయ శ్రీనివాస్, ఆనంద్, మాజీ ఎంపిటీసీ బండారి మహేష్, వెంకటేష్, నాయకులు వీరాస్వామి, కె.వెంకట్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మల్లికార్జున స్వామి

- కళ్యాణ మహెూత్సవం
- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

**టీ మీడియా,ఫిబ్రవరి 24,ఓదెల,:**



పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి వారి కల్యాణ మహెూత్సవం సందర్భంగా సోమవారం కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి అనంతరం స్వామివారి కల్యాణ మహెూత్సవాన్ని కుటుంబ సమేతంగా తిలకించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...మల్లిఖార్జున స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో అభివృద్ధి చేయుటకు శాయశక్తులా కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.మల్లన్న స్వామి దయతో పెద్దపల్లి ప్రాంత ప్రజలందరు సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని కోరుకున్నట్టు ఎమ్మెల్యే విజయరమణ రావు గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్,చీకట్ల మొండయ్య,వై.రెడ్డి రజనికాంత్, ఆకుల మహేందర్,నాగపూరి రావి, బోడగుంట శంకర్,చొప్పరి రాజయ్య,అంకం రమేశ్,అజ్జు,రాకేష్,కుమార స్వామి,దేవేందర్,వీరయ్య,గోపతి సాది,చింతం కుమార స్వామి,పచ్చిమాట్ల శ్రీనివాస్,నర్సింగం,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఆలయ కమిటీ అధికారులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టర్, ఎమ్మెల్యేకు కాలనీవాసుల వినతి



**వనపర్తి, ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయా కాలనీల ప్రజలు డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి లబ్ధిదారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్రూం కాలనీ నాయకులు మండ్ల రాజు, గోపాలకృష్ణ, సాయిలీల, సుజాత, సింగోటి, వజ్రాల రమేష్, రఘుచారి, బి.రాము, తోట బాలరాజు లు మాట్లాడుతూ అప్పాయిపల్లి, పీర్లగుట్ట, రాజపేట, పెద్దగూడెం, చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మంచినీటి సమస్య, వీధి దీపాలు, సిసి రోడ్లు, సెప్టిక్ ట్యాంకులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వం పేదలకు, రోడ్ల విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి డబుల్ బెడ్రూం బెడ్ ఇండ్లు కేటాయించింది కానీ వాటికి కనీస సౌకర్యాలు లేక ప్రజలు అనేక ఆవస్తులు పడుతున్నారని వివరించారు. పెద్దగూడెం గుట్ట ప్రాంతంలో డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించడం వల్ల వారి ఇండ్లలోకి వన్యప్రాణులు సంచరిస్తున్నాయని, ప్రజలు బిక్కుబిక్కు మంటూ కాలం వెళ్లదీస్తున్నారని చెప్పారు. పీర్లగుట్ట, పెద్దగూడెం డబుల్ బెడ్రూం కాలనీల్లో ప్రహరీ గోడ నిర్మించాలని, అప్పాయిపల్లి డబుల్ బెడ్రూం కాలనీ రోడ్డులో వీధిలైట్లు లేకధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. . రాజపేట, చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో సెప్టిక్ ట్యాంకులు లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, వెంటనే సెప్టిక్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని కోరారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో వీధిలైట్లు, సిసి రోడ్లు, మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, సమస్య పరిష్కారానికి తక్షణమే నాలుగు బోర్లు వేయాలని వారి కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డిని కాలనీవాసులు కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్, ఎమ్మెల్యే త్వరలో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమీర్, నిరంజన్, సురేంద్రబాబు, గన్నోజు రవి కుమారాచారి, వినోద్, చందు, సిద్దయ్య, నరేందర్, గొర్ల రమేష్, భూదేవి, రాములమ్మ, తిరుపతయ్య, పెద్ద కాజా, మైను, నూర్ సమద్, నంబి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్షణక్షణం ఉత్కంఠ

- టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు




**టి మీడియా, ఫిబ్రవరి 24నాగర్ కర్నూల్ :**
నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం లోపల చిక్కు కున్న వారిని రక్షించేందుకు రెండో రోజుచర్యలుకొనసాగుతున్నాయి ప్రమాదం జరిగి 48 గంటలు అవుతున్నా బాధితులను కాపాడటం అత్యంత క్లిష్టంగా మారింది. ఆదివారం వేకువ జాము నుంచే ఎన్డీఆర్ఎఫ్, సైన్యం బృందాలుగా లోనికి వెళ్తూ రక్షణ చర్యలు ప్రారంభించా యి. డ్రోన్లు, స్కానర్లను ఉపయోగించి సొరంగం లోపల పరిస్థితిని అంచనా వేసుకుంటూ ముందుకు వెళ్లాయి. సొరంగంలో ప్రమాదం చోటు చేసుకున్న ప్రాంతం సమీపంలోకి రక్షణ దళాలు వెళ్లాయి. ప్రమాద స్థలానికి 50 మీటర్ల దూరంలో ప్రమా ద సమయంలో అక్కడ చిక్కుకుపోయిన వారి పేర్లను పిలుస్తూ సిబ్బంది శబ్దాలు చేశారు. వీరిలో ఎవరైనా ఏదైనా ఆసరాగా చేసుకుని సాయం కోసం ఎదురు చూస్తూ ఉంటారన్న ఆశలు వ్యక్తం అయ్యాయి. మరో వైపు డ్రోన్‌తో పాటు, స్కా నర్లు, నైట్ విజన్ కెమెరాల తో ఎవరైనా ఉన్నారా? అని పరిశీలించారు. 14వ కిలోమీటర్ వద్ద పనులు చేస్తున్న టన్నెల్ బోర్ మిషన్ వద్దకు చేరుకున్న కొందరు రక్షణ సభ్యులు, ఇంకా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే కటిక చీకటితో పాటు పెద్ద ఎత్తున బురద ఉండటంతో సాధ్యం కాక తిరిగి బయటకు వచ్చేశారు. అడుగడుగునా ఆటం కాలు :రక్షణ చర్యలు చేపట్టే క్రమంలో అడుగడుగునా ఆటంకాలు ఏర్పడుతున్నా యి. మట్టి, నీరు, విరిగిపడి న సెగ్మెంట్లు అడ్డు తగులు తున్నాయి. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సొరంగంలోని సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రమాదం చోటుచేసుకున్న ప్రాంతం నుంచి 3 కిలోమీ టర్ల వరకు బురద, నీళ్లు ఎగదన్నాయని వెల్లడించా యి. ఐదు అత్యాధునిక అశ్వ సామర్థ్యం ఉన్న పంపులను వినియో గిస్తూ, ఆ నీటిని భారీ మోటార్ల ద్వారా ఎత్తిపోస్తూ శ్రీశైలం జలాశయంలోకి తరలిస్తు న్నారు. సొరంగం లోపల విద్యుత్ సరఫరా లేని చోట కూలి పోయిన ఇనుప రెయిలింగ్, రాడ్లను తొలగించేందుకు కట్టర్లు, వెల్డింగ్ పనులు చేసేందుకు విద్యుత్ అవసరం రావటంతో ఆ దిశగా చర్యలు చేపట్టారు. నాగర్‌కర్నూల్ సమీపంలో జరుగుతున్న పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల్లో పనులు చేస్తున్న సుమా సంస్థకు చెందిన భారీ జన రేటర్‌ను తెప్పించి శక్తివంత మైన కాంతి వెదజల్లే లైట్లను సొరంగంలో అమర్చారు. సొరంగంకు అడ్డుపడ్డ ఇనుప కడ్డీలను, పైపులను తొలగిస్తేనే ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లడానికి వీలు ఏర్పడుతుందని ఎన్డీఆర్ ఎఫ్ సిబ్బంది భావిస్తున్నా రు. భారీగా మట్టి, బురద ఉండటంతో :సొరంగంలో చిక్కుకున్న 8 మంది సభ్యులను బయటకు తీసుకువచ్చేందుకు చేపట్టాల్సిన చర్యలపై సైన్యం, ఎన్టీఆర్ఎఫ్ దళాలు, నిర్మాణ సంస్థలతో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. భూ ఉపరితలంపై నుంచి లోనికి రంధ్రాలు చేసి వెళ్లడంపై సాధ్యాసాధ్యా లను పరిశీలించారు. సొరంగం లోపలకు చేరుకోవడం అక్కడి నుంచి మట్టి, బురదను వెనక్కు వేగంగాతరలించడంపై సమాలోచనలు చేశారు. బ్లూ ప్రింట్‌లు, మ్యాప్‌ల ఆధారంగా సొరంగం ప్రాంతానికి సంబంధించిన బ్లూ ప్రింట్‌లు, మ్యాప్‌ల ఆధారంగా పరిశీలన చేపట్టారు. భారీ నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, విపత్తుల నిర్వహణ శాఖ కమిషనర్ అర్వింద్ కుమార్, హైడ్రా కమిషనర్ రంగనాథ్?లు సైతం అక్కడి పరిస్థితులను సమీక్షించారు. మరోవైపు లోపల చిక్కుకున్న వారి కుటుంబ సభ్యులకు నిర్మాణ సంస్థ సమాచారాన్ని అందిం చింది. వారు ఇక్కడకు చేరుకోవడానికి అన్ని ఏర్పాట్లను చేసింది.

## స్టాక్ మార్కెట్లు క్రాష్

(మొదటిపేజీ తరువాయి..)

సుంకాలు విధించాలని మెక్సికోపై ట్రంప్ సర్కార్ ఒత్తిడి తెస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవన్నీ ఇండియన్ స్టాక్ మార్కెట్లపై పరోక్షంగా ప్రభావం చూపిస్తున్నాయి.

**స్టాగ్‌ఫ్లేషన్ భయాలు**
అమెరికాలో స్టాగ్‌ఫ్లేషన్ భయాలు కూడా నెలకొంటున్నాయి. అంటే ఓ వైపు ద్రవ్యోల్బణం పెరుగుతుంటే, మరోవైపు వృద్ధి మందగిస్తోంది. దీనితో భారతీయ ఐటీ వంటి ఎగుమతి ఆధారిత రంగాలపై చాలా ప్రతికూల ప్రభావం పడుతోంది. అంతేకాదు దీని వల్ల ఆభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకుని, యూఎస్ డాలర్, ట్రెజరీల వంటి సురక్షిత ఇన్వెస్ట్‌మెంట్ల వైపు మళ్లే అవకాశం ఉంటుంది. అందువల్ల ఈ రోజు నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 1.8 శాతం మేర పడిపోయింది. ముఖ్యంగా ఎల్‌టీటీఎస్, పెర్సిస్టెంట్ సిస్టమ్స్, కోఫోర్జ్ బాగా నష్టపోయాయి.

**ముందు జాగ్రత్త**
శుక్రవారం యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ద్రవ్యోల్బణ డేటాను విడుదల చేయనుంది. ఒక అంచనా ప్రకారం, ఇన్‌ఫ్లేషన్ 2.8 శాతం నుంచి 2.6 శాతానికి తగ్గే అవకాశం ఉందని అంచనా. ఒక వేళ ఇదే జరిగితే ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లు తగ్గించే అవకాశం కూడా కనిపిస్తోంది. వాస్తవానికి ఇది మదుపరులకు మంచి అవకాశమే. కానీ ట్రంప్ టారిఫ్‌లు పెంచుతామని హెచ్చరిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మదుపరులు ఏం చేయాలో తెలియక కాస్త ఆచితూచి వ్యవహరిస్తున్నారు.

**ఎఫ్ఐఐ అమ్మకాలు**
దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ నిరంతరంగా జరుగుతూనే ఉంది. ఎన్ఎస్‌డీఎల్ డేటా ప్రకారం, విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు 2025లో ఇప్పటి వరకు నికరంగా రూ.1,01,737 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను అమ్మేశారు.

**భౌగోళిక ఉద్రిక్తతలు**
రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా ఉద్రిక్తతలతో, ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ అనిశ్చితులు నెలకొన్నాయి. ఇవి ఇప్పట్లో సద్దుమణిగేలా కన్పించడం లేదు.

**రూపాయి పతనం**
రూపాయి పతనం కావడం, దేశంలో అమెరికా డాలర్ రిజర్వ్‌లు తగ్గడం, దేశీయంగా కార్పొరేట్ సంస్థల డిసెంబరు త్రైమాసిక ఫలితాలు బలహీనంగా ఉండటం, జీడీపీ వృద్ధిపై ఆందోళనలు కూడా మదుపర్ల సెంటిమెంట్‌ను బలహీనపరుస్తున్నాయి. ఇవన్నీ దేశీయ మార్కెట్లపై చాలా చెడు ప్రభావాన్ని చూపిస్తున్నాయి.



## ఎమ్మెల్యేకు ఆహ్వానం

**టీ మీడియా ,ఫిబ్రవరి 24 ,ఆత్మకూరు :**
శ్రీశ్రీశ్రీ చర్ల పరమేశ్వర స్వామి జాతర ఉత్సవాల మొదటి ఆహ్వాన పత్రికను మన మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కు కమిటీ సభ్యులు కలిసి ఆహ్వానించడం జరిగింది. త్వరలో జరగబోయే జాతరకు దేవాలయానికి పోయే రోడ్డు శుభ్రం చేసి చుట్టుపక్కల ఉన్న కంచెను తొలగించి దేవాలయానికి విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నర్సింహారావు, కార్యదర్శి సాయి రాఘవేందర్, కమిటీ సభ్యులు మనివర్ధన్ రెడ్డి రహమతుల్లా, తులసిరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెటర్లను కిడ్నాప్ కు ఉగ్రవాదుల ప్లాన్

(మొదటిపేజీ తరువాయి..)

ఉగ్రవాద దాడికి ప్రయత్నించే అవకాశం ఉందని నిఘా సంస్థలకు సమాచారం అందింది. విదేశీ సంస్థలు కూడా భారత ఏజెన్సీలకు దీని గురించి సమాచారం ఇచ్చాయి. కిడ్నాప్ లేదా ఉగ్రవాద దాడి జరిగే అవకాశం ఉందని చర్చలు జరుగుతున్నాయని నివేదించింది. ఇస్లామిక్ స్టేట్ ఖొరాసన్ ప్రావిన్స్ దక్షిణ మధ్య ఆసియాలో, ప్రధానంగా ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్‌లో చురుకుగా ఉన్న సలాఫీ జిహాదిస్ట్ గ్రూప్ ఇస్లామిక్ స్టేట్ ఒక శాఖ. దీని గురించి ఇప్పటివరకు ఎటువంటి ధృవీకరించని సమాచారం బయటకు రానప్పటికీ, ఇటువంటి ముప్పును తేలికగా తీసుకోకూడదు" అంటూ సమాచారం ఇచ్చింది. భద్రతా కారణాలను చూపుతూ భారతదేశం పాకిస్తాన్ వెళ్లడానికి నిరాకరించిన సంగతి తెలిసిందే. దీని గురించి పాకిస్తాన్ మీడియాలో చాలా గొడవ జరిగింది. ఈ నిర్ణయంపై భారతదేశాన్ని విమర్శించారు.




## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్

**టి మీడియా,ఫిబ్రవరి 24, హైద్రాబాద్ :**
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణ, ఏపీలోని ఐదేసి ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మార్చి 3న నోటిఫికేషన్ రిలీజ్ చేయనున్నారు. మార్చి 10న నామినేషన్ల స్వీకరణ, 11న పరిశీలన, 13న విత్రాకు సమయమిచ్చారు. మార్చి 20న పోలింగ్, అదేరోజున కౌంటింగ్ చేపట్టనున్నారు.
రెండు తెలుగురాష్ట్రాల్లో ఖాళీ కానున్న ఎమ్మెల్సీ స్థానాల గురించి తెలుసుకుంటే ఏపీలో 5, తెలంగాణ లో 5 స్థానాలకు మార్చి 20న పోలింగ్ నిర్వహించనున్నారు. కాగా ఏపీలో జంగా కృష్ణమూర్తి, యనమల రామకృష్ణుడు, అశోక్ బాబు, తిరుమల నాయుడు, రామారావులు రిటైర్డ్ కానున్నారు. తెలంగాణలో మహమూద్ అలీ, సత్యవతి, శేరి సుభాష్ రెడ్డి, మల్లేశం, రియాజుల్ హుస్సేన్ల పదవీకాలం ముగియనుంది.



## తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

**టీ మీడియా ,ఫిబ్రవరి 24 ,చిన్న చింతకుంట :**
చిన్న చింతకుంట మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో సామాజికవేత్త సంతోష్ రెడ్డి మాట్లాడుతూ చిత్తనూర్ ఇతనల్ కంపెనీ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఇత్తనాల్ కంపెనీ వలన ఎక్కువ నష్టపోయేది చిన్న చింత కుంట మండల ప్రజలు మన్నెవాగు ద్వారా అధిక మొత్తంలో రసాయనలను వ్యర్థాలను పైపు లైన్ ద్వారా డైరెక్ట్ గా వదులు తున్నారు. అధికంగా పరిసర గ్రామాల్లో ఇప్పటికే దుర్వాసన ఎక్కువగా రావడం జరుగుతుంది. వాయు కాలుష్యం ద్వారా పరిసర గ్రామాల ప్రజలకు దీర్ఘకాల శ్వాస కొస వ్యాధులచే ఇబ్బంది పడుతున్నారు. త్రాగే నీరు కూడా కలుషితం గా మారి పంట పొలాలు సైతం కాలుష్య కారిణిగా మారుతుంది. మన్నెవగు ను కాపాడుకుందాం. చిన్న చింత కుంట మండలం ప్రతి గ్రామంలో నివసించే ప్రతి ఒక్క రైతన్న మేధావులు యువకులు ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరుతున్నాను .ఈ కార్యక్రమంలో డాక్టర్ యాదగిరి,పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్, కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు, ఐఎఫ్టియు నాయకులు సలీం, బిక్షపతి బుచ్చన్న మల్లేష్ మధు పరిసర గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డాక్టర్‌పై హత్యాయత్నం కేసు

- మేడంగారిదే స్కెచ్ అంతా




**టీ మీడియా ,ఫిబ్రవరి 24 ,వరంగల్:**
వరంగల్‌లో డాక్టర్ సుమంత్ రెడ్డిపై ఇటీవల జరిగిన హత్యాయత్నం ఘటనలో సెన్సేషనల్ ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది. కట్టుకున్న భార్యే సుమంత్ రెడ్డి మర్డర్ కోసం ప్లాన్ చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. సుమంత్ రెడ్డి భార్య ఫ్లోరా మరియా తన ప్రియుడు సామ్యూల్‌తో కలిసి భర్తను అడ్డు తొలగించుకునేందుకు స్కెచ్ గీసింది. దీనికి ఏఆర్ కానిస్టేబుల్ రాజు సహకరించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఫిబ్రవరి 19న వరంగల్ %-% బట్టుపల్లి ప్రధాన రహదారిపై డాక్టర్ సుమంత్‌పై దాడి జరిగింది. కారులో వెళ్తున్న డాక్టర్ సుమంత్ రెడ్డి కారుకు ముగ్గురు వ్యక్తులు కారుకు అడ్డు వచ్చి.. కారును ఆపారు. ఆయనను కారులో నుంచి కిందకు లాగి ఇనుప రాడ్లతో విచక్షణారహితంగా దాడి చేశారు. దీంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం అక్కడి నుంచి దుండగులు పారిపోయారు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని స్థానికుల సహాయంతో కొన ఊపిరితో ఉన్న బాధితుడిని పోలీసులు ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు పోలీసులు. దాడికి పాల్పడిన వారు ఎవరు? వైద్యుడు సిద్ధార్థ్‌ను ఎందుకు చంపాలనుకున్నారు? వ్యక్తిగత కక్ష్యలు ఏమైనా ఉన్నాయా? లేక గంజాయి బ్యాచ్ ఏమైనా డాక్టర్‌పై దాడికి పాల్పడిందా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేశారు. అయితే.. ఈ ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి..డాక్టర్ సుమంత్ రెడ్డి సంగారెడ్డిలో కొన్ని రోజులు ప్రాక్టీస్ చేశారు. ఆ సమయంలో అతడి భార్య ఫ్లోరా ఓ జిమ్‌లో జాయిన్ అయింది. అక్కడే ఆమెకు జిమ్ ట్రైనర్ సామ్యూల్ అనే యువకుడు పరిచయమయ్యాడు. వారిద్దరి మధ్య వివాహేతర సంబంధం మొదలైంది. ఆ విషయం సుమంత్‌కు తెలిసిపోవడంతో వరంగల్‌కు షిఫ్ట్ అయిపోయారు. సుమంత్ కాజీపేటలో క్లినిక్ పెట్టుకున్నారు. ఫ్లోరా రంగశాయిపేటలోని డిగ్రీ కాలేజీలో లెక్చరర్‌గా జాయిన్ అయింది. మరోవైపు ప్రియుడు సామ్యూల్‌తో ఫ్లోరా టచ్‌లోనే ఉంది. భర్త సుమంత్‌ను చంపేస్తే ఇద్దరం కలిసి ఉండవచ్చని ఫ్లోరా, సామ్యూల్ నిర్ణయించుకున్నారు. వీరి మర్డర్ ప్లాన్‌కు ఏఆర్ కానిస్టేబుల్ రాజు సహాయం చేశాడు. సుమంత్ ను చంపి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు స్కెచ్ వేశారు. యాక్సిడెంట్ ప్లాన్ విఫలం అవడంతో ఐరన్ రాడ్లతో కొట్టి చంపేందుకు ప్లాన్ బీ.. వేశారు. ఈ నెల 20న రాత్రి ఖాజీపేట నుండి బట్టుపల్లి బైపాస్ రోడ్డు పై వస్తుండగా ప్లాన్ అమలు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## 2047 నాటికి స్వర్ణాంధ్ర కల సాకారం

(మొదటిపేజీ తరువాయి..)

అవసరాలకు నీరందించేలా కార్యక్రమాలు చేపట్టామని, 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం-బనకచర్ల పూర్తయితే రాష్ట్ర రూపురేఖలు మారతాయని, రాయలసీమలో కరవు అనేదే ఉండదని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల పాలనతో రాష్ట్రం ఆర్థిక పతనం అంచుకు చేరిందన్న గవర్నర్, రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని 7 శ్వేతపత్రాల ద్వారా ప్రజలకు తెలిపామని గుర్తుచేశారు. గత ఐదేళ్ల పాలనలో వనరుల మళ్లింపు, సహజవనరుల దోపిడీ జరిగిందని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో ఎక్సైజ్, ఇసుకలో లోపభూయిష్ట విధానాలు జరిగాయన్న గవర్నర్, ప్రభుత్వ పన్నులను సైతం దారి మళ్లించారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ పాలన వల్ల రాష్ట్రం 25 ఏళ్ల ఆదాయాన్ని కోల్పోయింది. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తున్నాం. ప్రజల కోసం ఉచిత ఇసుక పాలసీ విధానం తెచ్చాం. సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తెస్తున్నాం. మా ప్రభుత్వం 8 నెలల్లోనే గణనీయమైన పురోగతి సాధించింది. గతప్రభుత్వం నిలిపిన 93 కేంద్ర పథకాల్లో 74 పథకాలు పునరుద్ధరించాం. నీటిపారుదల, రోడ్ల సంబంధిత రూ.10,125 కోట్ల బిల్లులు క్లియర్ చేశాం.

**రూ.6.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టారు**
రూ.2,488 కోట్ల ఆర్థికసంఘం గ్రాంట్‌తో స్థానిక పాలన బలోపేతం చేశామని గవర్నర్ నజీర్ తెలిపారు. పోలవరం, అమరావతి ప్రాజెక్టులను మళ్లీ పట్టాలెక్కించామని, విశాఖ ఉక్కు పరిరక్షణ, రైల్వే జోన్ ఏర్పాటు హామీలు నెరవేర్చామని గుర్తు చేశారు. సుస్థిర వృద్ధికి దోహదపడే 22 కొత్త విధానాల ద్వారా బలమైన పునాది వేశామన్న గవర్నర్, గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, టాటా పవర్ కంపెనీలను ఆకర్షించినట్లు తెలిపారు. గ్రీన్‌కో గ్రూప్, బీపీసీఎల్, టీసీఎస్ కంపెనీలను ఆకర్షించామని, ఇన్వెస్టర్లు ఇప్పటివరకు రూ.6.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు వెల్లడించారు. ఆయా పెట్టుబడుల ద్వారా 4 లక్షల మందికి ఉపాధి అవకాశాలు పెరిగాయని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ రూ.16 లక్షల కోట్లకు విస్తరించిందని అన్నారు. కందుకూరి వ్యాఖ్యలు ప్రస్తావించిన గవర్నర్: తలసరి ఆదాయం కూడా రూ.2.68 లక్షలకు పెరిగిందని, వ్యవసాయం, పరిశ్రమలు, సేవల రంగాలు వృద్ధి చెందాయని అన్నారు. ఈ సందర్భంగా సంఘ సంస్కర్త కందుకూరి వ్యాఖ్యలను గవర్నర్ ప్రస్తావించారు. ప్రతి వ్యక్తిలో ప్రతిభ ఉంటుందని, అవకాశమిస్తే బయటకు వస్తుందని చెప్పారు. తమ ప్రభుత్వం స్వర్ణాంధ్ర-2047 దిశగా వెళ్తోందని, సమాజ అభివృద్ధికి సంక్షేమం, అభివృద్ధి కలిసికట్టుగా వెళ్లాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండాలనేదే తమ విధానమని స్పష్టంచేశారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ఐటీ విప్లవానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారని కొనియాడారు. అమెరికాలోని ప్రవాస తెలుగువాళ్ల తలసరి ఆదాయం ఎక్కువని తెలిపారు. ప్రస్తుతం ఏపీ మరో విప్లవానికి నాయకత్వం వహిస్తోందని, పరిపాలన, పరిశ్రమలు, ఆర్థిక వృద్ధిలో ఏఐను వినియోగిస్తున్నామని చెప్పారు.

## రాష్ట్రంతో పేగుబంధం తెంపుకున్నారు

(మొదటిపేజీ తరువాయి..)

స్పోర్ట్స్ యూనివర్సిటీ : చదువుతున్న యువతలో నైపుణ్యాలు పెంచేందుకు కృషి చేస్తున్నామని, టాటా సంస్థతో కలిసి 65 ఐటీఐలను నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా మార్చామని వివరించారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని, క్రీడల్లో యువత రాణించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చి రూ.2కోట్ల ప్రోత్సాహక నగదు అందజేశామని, క్రికెటర్ సిరాజ్‌కు ఎన్నో మినహాయింపులతో గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామని గుర్తు చేశారు. పారా అథ్లెట్, వరంగల్ బిడ్డ జివాంజీ దీప్తికి రూ.25లక్షలు, ఇంటి స్థలం ఇచ్చామని అన్నారు.

**అప్పుల కుప్పగా చేశారు**
26.50 లక్షల మంది రైతులకు రూ.2లక్షల చొప్పున రుణమాఫీ చేశామని, సన్న వడ్లకు రూ.500 బోనస్ వచ్చి ఉంటే కాంగ్రెస్‌కు ఓటు వేయండని సీఎం కోరారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ రూ.7లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేశారని ఆరోపించారు. ఆ అప్పులకు ప్రతి నెలా రూ.600 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నామని, కేసీఆర్ పాలనలో ఏనాడూ ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు రాలేదని విమర్శించారు. ఉద్యోగులు రిటైర్ అయితే వాళ్లకు బెనిఫిట్స్ ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారని, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కేసీఆర్ రూ.8వేల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారని ఆరోపించారు. దేశంలో ఎవరూ చేయని సాహసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని, రాహుల్‌గాంధీ ఆశయం మేరకు తెలంగాణలో కులగణన సర్వే పూర్తి చేశామని వెల్లడించారు. వంద సంవత్సరాలుగా జరగని కులగణనను సమర్థంగా నిర్వహించామని వివరించారు.

## జిల్లా గ్రంధాలయాన్ని సందర్శించిన దయానంద్ ముదిరాజ్



**టీ మీడియా, ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలో జిల్లా గ్రంధాలయాన్ని సామాజిక నాయకులు , ప్రజా సేవకులు దయానంద్ ముదిరాజ్ సందర్శించారు. యువత నిరుద్యోగులు పూర్తిస్థాయిలో గ్రంధాలయాలను వినియోగించుకోనీ ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని కోరారు. వనపర్తి నియోజకవర్గంలో ఉన్నటువంటి గ్రంథాలయాలను కూడా బలోపేతం చేయాలని జిల్లా గ్రంధాలయంలో వాచ్మెన్ని ఏర్పాటు చేయాలని కోరారు. సుమారు వనపర్తి జిల్లా గ్రంథాలయంలో రోజుకు చుట్టుపక్కన గ్రామాల నుంచి పట్టణ నిరుద్యోగులు వంద నుంచి 150 మంది గ్రంథాలయంలో ఉపయోగించినట్లు గ్రంథాలయ సిబ్బంది తెలియజేశారని 10 లక్షల రూపాయల ఆర్థిక వ్యయంతో మహిళకు మహిళలకు ప్రత్యేక వాష్రఉమ్స్ ఏర్పాటు చేస్తున్నామని సిబ్బంది తెలియజేశారని తెలిపారు. ఏ రీడర్ బి కమ్ ఏ లీడర్ అని పుస్తక పఠనం ద్వారా అద్భుతమైన విషయాలను తెలుసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకునే అవకాశం ఉందని పుస్తకాన్ని తలదించుకొని చూడడం వల్ల మనం తలెత్తుకునీ జీవితం కొనసాగించ వచ్చని తెలిపారు. వార్డుల్లో కూడా కమ్యూనిటీ భవనాల్లో మినీ లైబ్రేయన్స్ దాతల సహకారంతో ఏర్పాటు చేసినట్లు అయితే యువత కు ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు. అనంతరం నిరుద్యోగులతో ముచ్చటించారు. ప్రస్తుతం జాబ్ క్యాలెండర్ ప్రభుత్వ%శీ% విడుదల చేస్తే నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు.

## క్రమ కట్టడాలపై సిపిఐ బహిరంగ లేఖ

- కె.విజయరాములు.సిపిఐ జిల్లా కార్యదర్శి



**టి మీడియా,ఫిబ్రవరి 24,ఆత్మకూరు :**
భూ కబ్జాదారుల మాఫియా మాయాజాలంలో ఆత్మకూరు మున్సిపాలిటీలో ప్రభుత్వ స్థలాలు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతంఅవుతున్నాయని, రోడ్లకు కూడ వదలడం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి కే.విజయరాములు ధ్వజమెత్తారు. సోమవారం ఆత్మకూరు మున్సిపాలిటీ ఎదుట అక్రమ కట్టడాలపై సిపిఐ బహిరంగ లేఖను విడుదల చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కే. విజయరాములు మాట్లాడుతూ:-ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో అమరచింత మెయిన్ రోడ్డు పక్కన 504,505 సర్వే నంబర్లలో ప్లాట్లకు సంబంధించిన ఇరవై ఫీట్ల రోడ్డుపై ప్రముఖ రాజకీయ నేత,మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాస్ అక్రమంగా భవనం నిర్మించడానికి పిల్లర్లు నిర్మించడం చాలా బాధాకరమని అన్నారు. ఇట్టి అక్రమ కట్టడాలపై సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తే కమిషనర్ నోటీసులు జారీ చేశారని కానీ అక్రమ కట్టడాల నిర్మాణం మాత్రం ఆగడం లేదని వాపోయారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్న ప్రభుత్వాధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప చర్యలు లేవన్నారు. ప్రభుత్వ స్థలాలు భూములు అన్యాక్రాంతం అయితే ఎంతటి వారినైనా వదిలిపెట్టమని ప్రభుత్వం చెబుతున్న క్షేత్రస్థాయిలో మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం విచారకరమన్నారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని స్థలాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. లేనిచో దశలవారీగా ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీహరి, అబ్రహం, మోష, భాస్కర్, కుతుబ్, సురేష్, శ్యాంసుందర్, లక్ష్మీనారాయణ,ఆర్.ఎన్, కుమార్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.